క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం రెహమాన్, ఉపాధ్యాయులు

జామి: స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థులు ఇద్దరు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల పీడీ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈనెల 7న అలుగోలు ఉన్నతపాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–14 కబడ్డీ పోటీల్లో బొట్ట నిఖిల్, అండర్–17 విభాగంలో పి.గోపిచంద్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని హెచ్ఎం ఏ.రెహమాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ట్యాబ్‌లు


విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈఓ జయశ్రీ

జామి: స్థానిక ఏ.బి.నగర్ పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో చదువుకుంటున్న అయిదుగురు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ప్రభుత్వం ట్యాబ్‌లు సమకూర్చింది. విద్యార్థులకు వాటిని ఎంఈఓ జయశ్రీ గురువారం పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈఓ–2 గంగరాజు, ఉపాధ్యాయులు ఎం.బుచ్చిరాజు, బి.నారాయణరావు, ఎస్.దేవి తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రల పంపిణీ


నెలివాడ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంకు వంటపాత్రలు అందజేస్తున్న నాయకుడు అప్పలనాయుడు

బొండపల్లి: మండలంలోని నెలివాడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాల వంటల కోసం ప్రభుత్వం సమకూర్చిన పాత్రలను ఆ స్కూళ్ల హెచ్‌ఎంలకు వైఎస్సార్‌సీపీ నాయకుడు తాళ్లపూడి అప్పలనాయుడు గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు రోజూ నాణ్యమైన, రుచికర భోజనం అందించాలని వంట నిర్వాహకులకు ఆయన సూచించారు.

సింహాచలం సేవలు మరువలేనివి


సింహాచలం విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ చంద్రశేఖర్, తదితరులు

చీపురుపల్లి: ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ దివంగత బెల్లాన సింహాచలం సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తండ్రి, చీపురుపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్, న్యాయవాది సింహాచలం వర్ధంతిని గురువారం నిర్వహించారు. పట్టణంలోని వంశీ, విష్ణు థియేటర్ జంక్షన్‌లోని సింహాచలం విగ్రహానికి ఆయన తనయులు ఎంపీ చంద్రశేఖర్, జిల్లా నార్కోటిక్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవి, వంశీకృష్ణ తో పాటు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి ఫీడర్ పరిధిలో దేవుపల్లి, బి.రాజేరు, మరువాడ, చిన్నతామరాపల్లి,గొల్లుపాలెం, రుద్రపాలెం, జి.పి.అగ్రహారం గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ ఈఈఈ ఆర్.శంకరరావు తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో పాటు, లైన్లను సరిచేసే పనులు చేపట్టనున్న నేపథ్యంలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చీపురుపల్లి మండలంలో...

చీపురుపల్లి: మండలంలోని చీపురుపల్లి రూరల్, పి.కె.పాలవలస, గత్సలవలస విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ వెంకటరమణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రాలకు పెయింటింగ్ పనులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆంధ్రాకు జగనే కావాలి

- 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం ప్రారంభం
- గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాల ఆవిష్కరణ
- సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల వివరాలతో బోర్డుల ప్రదర్శన
- పల్లె నిద్ర చేసిన నాయకులు


మెరకముడిదాంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలన్నా.. నిర్విరామంగా పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా...అది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం గజపతినగరం, చీపురుపల్లి,ఎస్.కోట నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో గురువారం ప్రారంభమైంది. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేసిన ఆర్థిక సహాయం వివరాలతో కూడిన బోర్డులను సచివాలయాల వద్ద ప్రదర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,పెద్దలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు సహపంక్తి భోజనం చేసి పల్లె నిద్ర చేశారు. మెరకముడిదాంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ మజ్జిశ్రీనివాసరావు, చీపురుపల్లిలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట,ఎల్.కోట, కొత్తవలస, జామిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు.అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఎలాంటి సిఫార్సులు, పైరవీలు, లంచాలు లేకుండా అర్హులకు పథకాలు అందించిన తొలి ప్రభుత్వం ఇదేనని అన్నా రు. ఇటువంటి సుపరిపాలన కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


చీపురుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్


జామిలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ సరయు తదితరులు


ఎస్.కోటలో సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


బొండపల్లి ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు


కొత్తవలసలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబుతో కలిసి పార్టీ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


వేపాడ సచివాలయం వద్ద పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు


గజపతినగరంలో పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ గార తవుడు


జామిలో పల్లెనిద్ర చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు


ఎల్.కోటలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు


దత్తిరాజేరు: దత్తిరాజేరు సచివాలయం వద్ద పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


గంట్యాడలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హైమావతి, పార్టీ నాయకులు


గుర్లలో ర్యాలీ చేస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు


గరివిడి మండలం కొండపాలేంలో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విశ్వేశ్వరరావు

ఎమ్మెల్సీ పాదయాత్రకు సంఘీభావం


రఘురాజుకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట/కొత్తవలస: 2024 ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయం సాధించి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేపట్టిన తిరుమల పాదయాత్ర రెండోరోజు ఎల్.కోట, కొత్తవలస మండలా ల్లో సాగింది. రఘురాజుకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,డీసీసీబి చైర్మన్ వేచలపు చిన్నరామునాయుడు తదితర నేతలు ఎల్.కోటలో ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. రాత్రి కొత్తవలస మండలం అడ్డూరివానిపాలెం సమీపంలో ఎమ్మెల్సీ బస చేశారు.

- **వేపాడ:** తిరుమలకు పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు వేపాడ మండల నాయకులు సంఘీభావం తెలిపారు. గురువారం ఎస్.కోట నుంచి బయలు దేరిన ఎమ్మెల్సీతో బొద్దాం,పాటూరు, ముకుందపురం, రామస్వామిపేట, ఓబలయ్యపాలెం,పి.కె.ఆర్.పురం, పాటూరు తదితర గ్రామాల నాయకులు ఎల్.కోట వరకు పాదయాత్ర చేశారు.
- **చీపురుపల్లి:** ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సంఘీభావం తెలిపారు.పాదయాత్రలో భాగంగా ఎల్.కోట మండలంలో ఉన్న రఘురాజును వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు కలిసి గజమాలతో సత్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పతివాడ రాజారావు, ప్రభాత్ కుమార్, రామకృష్ణ, బెల్లాన కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం భూముల పరిశీలన


రైతులతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ వెంకటత్రివినాగ్

మెంటాడ(గజపతినగరం రూరల్): మండలంలోని పి.ఎస్.ఆర్.పురం గ్రామంలో సీతారాముల దేవస్థానం భూములను ట్రైనీ కలెక్టర్ ఎస్.వెంకట్‌త్రివినాగ్ గురువారం పరిశీలించారు. దేవస్థానానికి చెందిన 49.29 ఎకరాల భూమిని దశాబ్దాలుగా గ్రామానికి చెందిన కొందరు రైతులే సాగు చేసుకుంటూ ఫలసాయం పొందుతున్నారని ఆగ్రామస్తులు కొందరు ఇటీవల తహసీల్దార్ కార్యాలయం, కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనీ కలెక్టర్ భూములను పరిశీలించి, ఇరువర్గాలతో మాట్లాడారు. ట్రైనీ కలెక్టర్ ఎదుటే ఇరువర్గాల రైతులు గొడవపడి ,తోపులాటకు దిగారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ట్రైనీ కలెక్టర్ రైతులకు సర్దిచెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం


సభలో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: దేశంలో ఏరాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమపథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని,సీఎం జగన్ రూపొందించి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు.మెరకముడిదాంలో గురువారం 'గడపగడపకు మనప్రభుత్వం'కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మెరకముడిదాం గ్రామ ప్రజలకు సంక్షేమపథకాల ద్వారా రూ.7 కోట్లు అందించామని చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రెండు, మూడు రోజుల్లోగ్రామం నుంచి ఎం.పాలెం సమీపంలోని మెరకతల్లి అమ్మవారి ఆలయం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు. డీసీఎంఎస్‌మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, ఎంపీపీ కృష్ణవేణి, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్లవిశ్వేశ్వరరావు, కె.ఎస్. ఆర్ కె. ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, సర్పంచ్ బోనెల కన్నమ్మ, ఎంపీటీసీ బోనెల గోపి, ఎంపీడీఓ రత్నం, తహసీల్దార్ విజయభాస్కరరావు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు


బదిలీ అయిన సీఐ సంజీవరావును సత్కరిస్తున్న డీఎస్పీ చక్రవర్తి, నాయకులు

చీపురుపల్లి: ఏఉద్యోగికైనా విధి నిర్వహణలో అందించే సేవలే గుర్తింపు తీసుకువస్తాయని డీఎస్పీ ఏఎస్.చక్రవర్తి తెలిపారు. లాఅండ్ ఆర్డర్ సీఐగా విశాఖపట్నంలోని ఎంవీపీకి బదిలీ అయిన స్థానిక సీఐ జి.సంజీవరావుకు వీడ్కోలుతో పాటు రాజాం నుంచి ఇక్కడికి సీఐగా బదిలీపై వచ్చిన హెచ్.ఉపేంద్రకు స్వాగత కార్యక్రమాలను ఎస్ఐ ఏ.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించారు. బదిలీ ఆయన సీఐను, ఆయన స్థానంలో వచ్చిన సీఐను డీఎస్పీ చక్రవర్తి ఘనంగా సత్కరించారు. చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, రాజాం అర్బన్ సీఐ రవి, రూరల్ సీఐ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కొణిశ కృష్ణంనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, టీడీపీ నాయకులు పైల బలరాం, వెన్నె సన్యాసినాయుడు, చీపురుపల్లి, గరివిడి, గుర్ల ఎస్ఐలు ఏ.సన్యాసినాయుడు, దామోదర్, హరిబాబునాయుడు, నాలుగు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల్లో జాగ్రత్తలు తప్పనిసరి


కెమికల్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: నిబంధనల ప్రకారం కెమికల్ పరిశ్రమల యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని ఆర్డీఓ బి.శాంతి సూచించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన జాగ్రత్తలపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో లోకల్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్‌ను గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమలకు సమీప గ్రామాల్లోని తరచూ అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతీ ఆరు నెలలకు ఓసారి మాక్ డ్రిల్ నిర్వహించాలని, ప్రమాదాలు సంభవించే టప్పుడు నియంత్రించడం, తప్పించుకోవడంపై కార్మికులకు అగ్నిమాపకశాఖ సహకారంతో ఎప్పటికప్పుడు శిక్షణ ఇప్పించాలని సూచించారు. రెడ్‌క్రాస్ సహకారంతో ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డివివిఎస్.నారాయణ, తహసీల్దార్ ఎం.సురేష్, సోషల్ వర్కర్ బి.వి.గోవిందరాజులు, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ సభ్యుడు రెడ్డి రమణ, పరిశ్రమల యజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎవరైనా ఉచిత న్యాయసహాయం పొందొచ్చు


శృంగవరపుకోట: మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్. వాణి


కొత్తవలస: కొత్తవలస-విజయనగరం రోడ్డులో న్యాయమూర్తి విజయచంద్ర , అంగన్‌వాడీ కార్యకర్తల మానవహారం


చీపురుపల్లి: అవగాహన కల్పిస్తున్న జడ్జి విజయ రామేశ్వరి


గజపతినగరం: న్యాయసేవలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి కనకలక్ష్మి

శృంగవరపుకోట: ఉచిత న్యాయసహాయం ఎవరైనా పొందవచ్చని, అందుకు చట్టం అనుమతిస్తోందని ప్రథమశ్రేణి జూనియర్ సివిల్ జడ్జి, స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్‌కోర్టు న్యాయమూర్తి ఎస్.వాణి చెప్పారు. స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని న్యాయమూర్తి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవల చట్టంలో లింగ, వయో, వర్గ, వర్ణ బేధం లేకుండా ఎవరైనా ఉచిత న్యాయసహాయం పొందొచ్చన్నారు. షెడ్యూల్ కులాలు, తెగల వారు, మానవ అక్రమ రవాణా బాధితులు, యాచకులు, మహిళలు, పిల్లలు, మతిస్థిమితం లేనివారు, హింస, కులవైషమ్యాలు, విపత్తుల్లో చిక్కుకున్న వారు, కార్మికులు, వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించని వారు, ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అర్హులు అని చెప్పారు. అలాంటి వారు న్యాయసహాయం కోరితే న్యాయవాది ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు ఇప్పిస్తారని, దరఖాస్తు దారుని పేరున న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. తాలుకా స్థాయి నుంచి జాతీయ కోర్టుల వరకూ ఎక్కడైనా న్యాయసేవా సంస్థల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సీనియర్ న్యాయవాది జి.ప్రకాశరావు, ఎస్ఐ తారకేశ్వరరావు, కౌన్సిల్ న్యాయవాది ఎం.చంద్రశేఖర్, న్యాయవ్యాది బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగించుకోండి

చీపురుపల్లి: ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ఉచిత న్యాయసేవను అందిస్తోందని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగించుకోవాలని స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రే ట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం.విజయరామేశ్వరి చెప్పారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టు హాల్‌లో ఉచి త న్యాయసేవలపై గురువారం అవగా హ న కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధనవంతులు, పేదలనే వ్యత్యాసం లేకుండా అందరికీ న్యాయం అందాలనేది రాజ్యాంగం చెప్పిన మాట అన్నారు. ఉచిత న్యాయసేవలు కావాల్సిన వారు దర ఖాస్తు చేసుకుంటే వారి కోసం కోర్టే న్యాయవాదులను ఏర్పా టు చేస్తుందని, వారికి కక్షిదారులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

అవగాహన అవసరం

కొత్తవలస: చట్టాలు, న్యాయసేవలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయచంద్ర అన్నారు. న్యాయ సేవల దినత్సోవం సందర్భంగా మండల కేంద్రంలోని కుమ్మ రి బంజిరి సమీపంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయ సేవలు, చట్టాలపై గురువారం అవగాహన క ల్పించారు. జడ్జి మాట్లాడుతూ ఉచితంగా న్యాయ సహాయం కావాలని అనుకునేవారు మండల లీగల్ సెల్‌ను ఆశ్రయించాలని సూచించారు. న్యాయవాదులు గిరిబాబు, శ్రీనివాసరావు ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, ఖారిజిస్ట్రేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కొత్తవలస– విజయనగరం రోడ్డులో మానవహారంగా ఏర్పడ్డారు. ఐసీడీఎస్ సహాయ పీఓ రమాభాయి, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా న్యాయసేవలు

గజపతినగరం: పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తున్నామని స్థానిక ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి తెలిపారు. స్థానిక కోర్టులో గురువారం న్యాయసేవల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఉచిత న్యాయసేవలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. స్థానిక న్యాయవాదులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే...


మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

లక్కవరపుకోట: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే 'గడపగడపకు మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో 283వ రోజు 'గడపగడపకుమన ప్రభుత్వం' గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రతీ కుటుంబానికి ఈ నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామస్తుల చెప్పిన సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు కూరాకుల సూర్యారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి యడ్ల కిశోర్‌కుమార్, నాయకులు జె.డి.కె. అప్పలరాజు,కొట్యాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

బొండపల్లి: ఓటు హక్కు నమోదు, ఓటు ఆవశ్యకతపై గొట్లాం గ్రామంలో ని గాయత్రి డిగ్రీ కళా శా ల విద్యార్థులకు తహసీ ల్దార్ డి.జి.ఎం.ఎస్.ప్రసాద రావు గురువారం అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపా ల్, అధ్యాపకులు, స్థానిక సచి వాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.